GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 196 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 07-01-2025 | పేజీలు : 3

పాతబస్తీ మెట్రో రైలు -భూ నిర్వాసితులకు చెక్కుల పంపిణీ..

టీ మీడియా, జనవరి 6,హైదరాబాద్ :

పాతబస్తీ మెట్రో రైలు భూ నిర్వాసితులకు హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మెట్రో రైలు ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. రూ.741 కోట్ల వ్యయంతో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మేర మెట్రో లైను నిర్మిస్తున్నట్లు చెప్పారు. నాలుగేళ్లలో మెట్రో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మెట్రో నిర్మాణంలో జర్మన్ సాంకేతికత వినియోగిస్తామని చెప్పారు. భూ నిర్వాసితులకు గజానికి రూ. 81వేల పరిహారం చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇవాళ 40 మందికి చెక్కుల పంపిణీ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మొదటి దశలోనే పూర్తి చేయాల్సి ఉండగా.. ఆస్తుల సేకరణ, అలైన్‌మెంట్ వివాదాలతో పదేళ్లుగా నిలిచిపోయింది. దీంతో రెండో దశలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైన రైట్ ఆఫ్ వే కోసం ముందుగా రహదారులు విస్తరించాలి. సర్వే చేపట్టగా 1100 ఆస్తులను సేకరించాల్సి ఉంటుందని అధికారులు తేల్చారు. ఇందుకు సంబంధించి భూసేకరణ నోటిఫికేషన్లు విడతల వారీగా జారీ చేశారు. చదరపు గజానికి రూ.81 వేలుగా పరిహారం ఇవ్వడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నిర్ణయించారు.

సీఎంని అయినా.. కుప్పంకి మాత్రం ఎమ్మెల్యేనే

నియోజకవర్గం విజన్ 2029 డాక్యుమెంట్ ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేస్తా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

టీ మీడియా, జనవరి 6, కుప్పం :

రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయినా కుప్పం నియోజకవర్గానికి మాత్రం ఎమ్మెల్యేనే అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన కుప్పం ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేదన్నారు. గత పాలకులు కక్షపూరితంగా కుప్పం అభివృద్ధిని అడ్డుకున్నారని, టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై కుప్పం అభివృద్ధి అన్ స్టాపబుల్ అని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకే స్వర్ణ కుప్పం విజన్ 2029 నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ 2029 డాక్యుమెంట్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం(జనవరి 6) ఆవిష్కరించారు. ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి వివరించారు.2024 అసెంబ్లీ ఎన్నికల తర్వాత రెండోవసారి కుప్పం నియోజకవర్గంలో అడుగుపెట్టారు సీఎం చంద్రబాబు. ఇప్పటికే కుప్పం విజన్ 2029లో భాగంగా స్పెషల్ ఆఫీసర్ నియమించి కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కుప్పంలో ఉన్న 65 వేల కుటుంబాల్లో ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా, ఇంటికో ఇంటికి పారిశ్రామికవేత్తను తయారుచేస్తామన్నారు. కుప్పం నియోజకవర్గంలో పేదరికం లేకుండా ఉండేందుకు ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తామన్నారు. పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపించి 15 వేల ఉద్యోగాల కల్పన,100 శాతం సోలరైజేషన్, రహదారుల నిర్మాణం, జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు, నైపుణ్య శిక్షణా కేంద్రాల ఏర్పాటు, కార్గో ఎయిర్ పోర్టు పూర్తిచేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, 100 శాతం మరుగుదొడ్లు నిర్మాణం, అర్హులకు పెన్షన్లు, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ, సూపర్ స్పెషాలిటీ ఏరియా ఆస్పత్రి నిర్మాణం, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత నీరు, ఎలక్ట్రికల్ సైకిళ్లు పంపిణీ, డ్వాక్రా మహిళలకు ప్రోత్సాహకాలు అందించి కుప్పం నియోజకవర్గాన్ని మోడ్రన్, టూరిజం హబ్ గా తయారు చేయడం వంటి నిర్దిష్ట ప్రణాళికతో స్వర్ణ కుప్పం విజన్ %-% 2029 రూపొందించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.నాడు విజన్-2020 అని నినాదం ఇస్తే కొంతమంది హేళన చేశారన్న చంద్రబాబు.. 1995లో సీఎంగా బాధ్యతలు చేపట్టాక, రాళ్లు, రప్పలు ఉన్న సైబరాబాద్ ప్రాంతాన్ని ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసి హై టెక్ సిటీ నిర్మించానన్నారు. నాడు టీడీపీ హయాంలో వేసిన పునాది కారణంగా తలసరి ఆదాయంలో నేడు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కష్టపడి పనిచేస్తే సాధించలేనిదేమీ లేదు. మనమంతా సమిష్టిగా పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు చంద్రబాబు. మహాత్ముడు స్వాతంత్ర్యం సాధించారు. పేద కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ రాజ్యాంగం రాశారు. మన తెలుగుబిడ్డ పీవీ. నరసింహారావు ప్రధానిగా దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.రాష్ట్రంలో నీటి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్న చంద్రబాబు. జూన్ లోగా హంద్రినీవా జలాలను పాలారు వాగుకు తీసుకొస్తామన్నారు. నీటి భద్రత, కరవు నివారణ కోసం గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు ప్రణాళిక రూపొందించామని, టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మార్చడంతో పాటు ఖర్చు తగ్గించే విధానాలపై దృష్టి పెట్టానన్నారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళ్తున్నామని, భవిష్యత్ లో డీప్ టెక్నాలజీ దే హవా. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి 150 సేవలు అందించబోతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. దక్షిణ భారతదేశంలో సంవత్సరాల తరబడి జనాభా పెరుగుదల రేటు క్షీణించడం ఆందోళన కలిగిస్తోందన్న సీఎం.. ఏపీ జనాభా గ్రోత్ రేట్ 1.5 % .దక్షణ కొరియా 0.5% గా ఉంది. దీనిపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం ద్రవిడ యూనివర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానమిచ్చి కుప్పం అభివృద్ధికి తీసుకుంటున్న ప్రణాళికలను వివరించారు

పాతబస్తీ నుంచి శంషాబాద్‌కు రయ్ రయ్

జూపార్క్ ఫ్లైఓవర్ ప్రారంభించిన సీఎం రేవంత్

టీ మీడియా,జనవరి 6, హైదరాబాద్ :

ఆరాంఘర్-జూపార్కు ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. 4 కిలోమీటర్ల పొడవుతో ఆరు వరుసల్లో ఆరాంఘర్ పైవంతెన నిర్మించారు. పీవీ ఎక్స్‌ప్రెస్‌వే తర్వాత ఈ ఫ్లైఓవర్ నగరంలో రెండో అతిపెద్ద పైవంతెన కావడం విశేషం. ఎస్ఆర్‌డీపీలో భాగంగా రూ.799 కోట్లతో ఈ ఫ్లైఓవర్ నిర్మించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు హైవేకు ఉన్న ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ఈ ఫ్లైఓవర్‌ను బల్దియా నిర్మించింది.

తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

నగరంలో రోజురోజుకూ ట్రాఫిక్ రద్దీ పెరుగుతోంది. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా కోట్లాది రూపాయల ఇంధనం, విలువైన సమయం వృథా అవుతోంది. నగరంలోని ముఖ్యమైనటువంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు జీహెచ్ఎంసీ వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమాన్ని ఇప్పటికే చేపట్టింది. అందులో భాగంగానే ఫ్లై ఓవర్‌లు, ఆర్వోబీలను నిర్మిస్తూ ట్రాఫిక్ ఇక్కట్లను దూరం చేస్తోంది. హైదరాబాద్?లో రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఎస్ఆర్‌డీపీ ద్వారా చేపట్టినటువంటి పైవంతనలు ఒక్కొక్కటిగా అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికి 42 36 పనులు పూర్తయ్యాయి. జూపార్కు నుంచి ఆరాంఘర్ వరకు చేపట్టినటువంటి 6 వరుసల రెండో అతి పెద్ద పైవంతెన ఈరోజు నుంచి అందుబాటులోకి రానుంది. గతేడాది డిసెంబర్?లోనే ఈ ఫ్లైఓవర్ ప్రారంభించాల్సి ఉండగా, సర్వీసు రోడ్డుకు సంబంధించి భూసేకరణ ఆలస్యమైంది. ఎట్టకేలకు సీఎం రేవంత్ రెడ్డి దీనిని ప్రారంభించారు.

ఛత్తీస్‌గఢ్‌లో.....

మావోయిస్టుల ఘాతుకం

9 మంది జవాన్లు మృతి..!

టి మీడియా, జనవరి 6,ఛత్తీస్‌గఢ్ :

దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిదిమంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటుచేసుకుంది.. సోమవారంమావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో ఆరుగురికి గాయాలు కాగా.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిది మంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటుచేసుకుంది.. మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.సుక్మా జిల్లా కుత్రు అటవీప్రాంతంలో బెద్రే-కుత్రు రోడ్డులో.. సోమవారం మావోయిస్టులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు.. మందుపాతర పేలుడులో 9 మంది మరణించగా.. ఆరుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.. పేలుడు సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నారని అధికారులు పేర్కొన్నారు. మరణించిన తొమ్మిది మందిలో ఎనిమిది మంది దంతెవాడ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ జవాన్లు, ఒక డ్రైవర్ ఉన్నారు. దంతేవాడ, నారాయణపూర్ - బీజాపూర్ జిల్లాల నుంచి బృందాలు పాల్గొన్న జాయింట్ ఆపరేషన్ తర్వాత సిబ్బంది తిరిగి వస్తున్నారని, ఈ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని బస్తర్ తెలిపారు.

ఐదు మృతదేహాలు స్వాధీనం..

ఆదివారం బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మరణించారు. ఆదివారం 4 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. సోమవారం మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్కౌంటర్ నారాయణపూర్ -దంతేవాడ జిల్లాల సరిహద్దు వెంబడి దక్షిణ అబుజ్‌మాద్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగింది.

మృతదేహం జనవరి 3న లభ్యమైంది.

మరణించిన వ్యక్తి

భారత్‌లో 'చైనా' వైరస్ కలకలం

ముగ్గురు చిన్నారులకు హెచ్ఎంపీవీ నిర్ధరణ



టీ మీడియా,జనవరి 6, ఢిల్లీ : భారత్‌లో కొత్త 'చైనా' వైరస్ కలకలం రేపుతోంది. కర్ణాటకలో ఇప్పటికే రెండు, గుజరాత్ లో ఒక హ్యూమన్ మెటాన్యూమోవైరస్ (హెచ్ఎంపీవీ) కేసులను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ గుర్తించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సోమవారం వివరాలు వెల్లడించింది.బెంగళూరులోని బాప్టిస్ట్ ఆస్పత్రిలో చేరిన బ్రోంకోప్ న్యూమోనియా వ్యాధి చరిత్ర కలిగిన ఓ 8నెలల ఆడ శిశువుకు హెచ్ఎంపీవీ నిర్ధరణ అయిందని ఆరోగ్య శాఖ పేర్కొంది. ఆ చిన్నారి డిశ్చార్జ్ అయినట్లు తెలిపింది. ఆమెతో పాటు మరో3నెలల చిన్నారిలో వైరస్? గుర్తించినట్లు తెలిపింది. ఈ చిన్నారి ప్రస్తుతం చికిత్స పొందుతోందని చెప్పింది. ఇక అహ్మదాబాద్‌లో వైరస్ సోకిన మరో చిన్నారికి ప్రస్తుతం చికిత్స అందుతోందని, ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడించింది. శ్వాస సంబంధిత వ్యాధులపై సాధారణ పర్యవేక్షణలో భాగంగా ఈ వైరస్ కేసులు గుర్తించినట్లు తెలిపింది.

వైరస్ లక్షణాలు ఇవే

హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల లాగానే ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి ఉంటాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్న వారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి 3-6 ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్-సీడీసీ ప్రకారం చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు ఈ వైరస్ బారినపడే అవకాశాలు ఎక్కువ ఉన్నాయట.చైనాలో హ్యూమన్ మెటాన్యూమోవైరస్ సహా పలు శ్వాసకోశ వ్యాధులు విజృంభిస్తున్నాయన్న వార్తలతో ఇప్పటికే భారత్ అలర్ట్? అయింది. ఇటీవలే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్-%ణ+ూ% అధ్యక్షతన జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం-జేఎంజీ కూడా నిర్వహించింది. చలికాలంలో జరుగుతున్న మార్పుల కారణంగానే చైనాలో ఇన్ఫ్లూయెంజా, ఆర్ఎస్‌వీ, హెచ్ఎంపీవీ తరహా వైరస్‌లు వ్యాప్తి చెందుతున్నాయని జేఎంజీ తేల్చింది. అయితే, ఈ వైరస్? గురించి భారత్‌లో అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. ముందస్తు చర్యల్లో భాగంగా ఇప్పటికే వివిధ చోట్ల ఆర్ఎస్ఏ, హెచ్ఎంపీవీ తదితర పరీక్షలు చేస్తున్నట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒకవేళ శ్వాసకోశ వ్యాధులు అనుకోకుండా పెరిగినా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.

జర్నలిస్టు మర్డర్ కేసు

పక్కటెముకలు విరగ్గొట్టి.. గుండెను చీల్చి బయటకు తీసి

టి మీడియా, జనవరి 6,బస్తర్:

బస్తర్ జర్నలిస్టు మార్డర్ కేసులో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా పోస్టుమార్టం రిపోర్టు బయటకు రాగా అందులో షాకింగ్ విషయాలు వెల్లడించారు వైద్యులు. హత్యకు గురైన జర్నలిస్టు గుండెను నిందితులు చీల్చి బయటకు తీశారని తెలిపారు. పక్కటెముకలు 15 చోట్ల విరిగాయని, తలపై బలమైన గాయాలు ఉన్నట్లు తెలిపారు..

కాంట్రాక్టులో రూ.120 కోట్ల అవినీతిని బయటపెట్టినందుకు జర్నలిస్టు ముఖేశ్ దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడు సురేష్ చంద్రకర్‌ను ఆదివారం రాత్రి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం హైదరాబాద్‌లో అరెస్టు చేసినట్లు పోలీసులు సోమవారం (జనవరి 6) తెలిపారు. చత్తీస్‌ఘడ్‌లోని బస్తర్ జిల్లాలో జరిగిన ఈ మర్డర్ కేసులో దారుణ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.వృత్తిరీత్యా కాంట్రాక్టర్ అయిన నిందితుడు జనవరి 3న జర్నలిస్టు ముఖేష్ చంద్రాకర్ హత్య వెలుగులోకి వచ్చినప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. ఈ క్రమంలో సిట్ ఆదివారం అర్ధరాత్రి సురేష్ చంద్రకర్‌ను హైదరాబాద్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అరెస్ట్ చేసింది. నిందితుడిని సోమవారం ఉదయం బీజాపూర్‌కు తీసుకువచ్చి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కేసులో సురేష్ చంద్రకర్ సోదరులు రితేష్ చంద్రకర్, దినేష్ చంద్రకర్, సూపర్‌వైజర్ మహేంద్ర రామ్‌టేకేలను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. రితేశ్‌ను రాయ్‌పూర్‌లో, దినేశ్, మహేంద్రలను బీజాపూర్‌లో అరెస్టు చేశారు.ఫ్రీలాన్స్ జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ (33) జనవరి 1న అదృశ్యమయ్యాడు. బీజాపూర్ పట్టణంలోని చత్తన్‌పర బస్తీలో సురేష్ చంద్రకర్‌కు చెందిన సెప్టిక్ ట్యాంక్‌లో అతని అవినీతి జరిగినట్లు ఆరోపించాడు. దీంతో ఈ నిర్మాణ పనుల కాంట్రాక్టర్ సురేశ్ చంద్రాకర్.. జర్నలిస్టు ముఖేష్ చంద్రాకర్‌పై కక్ష్య పెట్టుకున్నాడు. అప్పటికే రంగంలోకి దిగిన అధికారులు కాంట్రాక్టర్‌కు చెందిన మూడు బ్యాంకు ఖాతాలను హోల్డ్‌లో ఉంచారు. ఆ తర్వాత కనిపించకుండా పోయిన ముఖేష్.. సురేశ్ చంద్రాకర్‌కు చెందిన సెప్టిక్ ట్యాంక్‌లో శవమై కనిపించాడు. పోలీసులు అతడి చేతిపై ఉన్న పచ్చబొట్టు ఆధారంగా గుర్తించారు.

విస్తుపోయే విషయాలు

పోస్టుమార్టం రిపోర్టులో మరిన్ని విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. హంతకులు అతడిని దారుణంగా కొట్టి, గుండెను చీల్చి బయటకు తీసినట్లు పోస్టుమార్టంలో తేలింది. అంతేకాకుండా అతడి కాలేయం నాలుగు ముక్కలైనట్లు గుర్తించారు. అతడి పక్కటెముకలు ఐదు చోట్ల, తలపై 15 చోట్ల ఎముకలు విరిగిపోయాయని వైద్యులు తెలిపారు. తమ 12 ఏళ్ల కెరీర్‌లో ఇంత భయానక హత్యను ఎన్నడూ చూడలేదని వెల్లడించారు. ఇద్దరు కంటే ఎక్కువమందే ఈ హత్యలో పాల్గొన్నట్లు అనుమానం వ్యక్తంచేశారు.

ఎన్ డి టి వి న్యూస్ ఛానెల్‌లో ఫ్రీలాన్స్ జర్నలిస్ట్‌గా పనిచేస్తున్నాడు. 1.59 లక్షల మంది సబ్‌స్క్రైబర్స్ ఉన్న 'బస్తర్ జంక్షన్' అనే యూట్యూబ్ ఛానెల్‌ని కూడా నడుపుతున్నాడు. బీజాపూర్‌లో రోడ్డు నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ ఓ వార్త డిసెంబర్ 25న లో ప్రచురణ అయింది. గంగలూరు నుంచి హిరోలి వరకు రూ.120 కోట్లతో చేపట్టిన రోడ్డు ప్రాజెక్టులో

అయోమయంలో ఇందిరమ్మ ఇళ్ల అర్హులు

టి మీడియా, జనవరి 6,నారాయణపేట :

ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న కొంత మందికి నిరాశే ఎదురైంది. వాస్తవానికి దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ జాబితాలో చోటు దక్కాల్సి ఉండగా, ఆన్‌లైన్‌లో నమోదు సందర్భంగా జరిగిన తప్పిదాలతో పలువురి పేర్లు రావట్లేదు. కంప్యూటర్ ఆపరేటర్ తప్పులు చేయడం వల్లే ఇలా జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇవే కాకుండా ఒక ఊరిలో నివాసముంటే, ఇంకోఊరిలో సర్వే జాబితాలో పేర్లు వచ్చాయి. దీంతో దరఖాస్తుదారులు గ్రామ పంచాయతీ, మండల పరిషత్ అధికారులు చుట్టూ తిరుగుతున్నారు. పేర్లు రాని వారి వివరాలు మళ్లీ నమోదు చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేర్లు రాని వారికి అవకాశం కల్పించాలి : నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 1,48,780 మంది వివరాలు సర్వే జాబితాలో ఉండగా, పలువురి పేర్లు గల్లంతు కావడంతో ఈ సంఖ్య మరింత ఎక్కువే ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. దరఖాస్తుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు సందర్భంగా జరిగిన పొరపాట్లకు దరఖాస్తుదారుల్ని ఇబ్బంది పెట్టడం సరికాదని అక్కడి స్థానికులు అంటున్నారు. ఇలాంటి వారి వివరాలను మళ్లీ సేకరించి, పరిగణనలోకి తీసుకొని సర్వే చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై ధన్వాడ ఎంపీడీవో సాయి ప్రకాశ్‌ను వివరణ అడగగా పేర్లు గల్లంతు అయిన వారి వివరాలను నమోదు చేసేందుకు అవకాశం లేదన్నారు. ఈ విషయాల్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. వారి ఆదేశాల మేరకు ముందుకు వెళ్తామన్నారు.

దరఖాస్తుదారుల్లో అయోమయం

నారాయణపేట జిల్లా ధన్వాడ గ్రామానికి చెందిన అనిల్?కుమార్ ఇందిరమ్మ ఇంటి కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నాడు. దరఖాస్తు క్రమ సంఖ్యగా డీఎన్‌డబ్ల్యుడీ 3బీ52గా వచ్చింది. దీంట్లో ఇందిరమ్మ పథకం ఇల్లు కోసం టిక్ చేయగా, తీరా చూస్తే సర్వే జాబితాలో పేరు రాలేదు. ఈ విషయమై అధికారులను వివరణ కోరగా సంబంధిత దరఖాస్తులో ఇల్లు కోసం మార్క్ కొట్టి ఉండకపోవచ్చని సమాధానం ఇచ్చారు. అధికారులకు రశీదు చూపగా, సమాధానం చెప్పటం లేదు. ఇలాంటి సమస్యలు ధన్వాడ మండలంలో ఒక్కటే కాదు జిల్లా వ్యాప్తంగా చాలానే ఉన్నాయి.

సైబర్ నేరగాళ్ల ముఠా పట్టివేత

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

టీ మీడియా, జనవరి 6,వనపర్తి బ్యూరో :

ఆన్లైన్ ద్వారా ధని యాప్ పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు అమాయకులకు ఫోన్లు చేసి మీకు లోన్ సాంక్షన్ అయ్యిందని ఇన్స్యూరెన్స్, ప్రాసెసింగ్ ఫీజు పేరుతో కోట్ల రూపాయలు టోకరా పెట్టారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విలేకరుల సమావేశంలో సైబర్ క్రైమ్ వివలాలు వెల్లడించారు.వనపర్తి టౌన్ కు చెందిన తోగుట రాజు, వయసు 43 సంవత్సరాలు, వృత్తి మెకానిక్, నివాసం: ఇంటి నెంబర్ 1-96/1 బాలనగర్, వనపర్తి టౌన్, డిసెంబర్ 17వ రోజు మధ్యాహ్నం 12:48 గంటల సమయంలో అతను ఫేస్బుక్ చూస్తుండగా, ధని ఫైనాన్స్ లోన్ యాప్ ప్రకటనల పేజీ ను టచ్ చేయగా అతనికి ఒక అజ్ఞాత వ్యక్తి కాల్ చేసి మేము ధని ఫైనాన్స్ నుంచి మాట్లాడుచున్నాము మీకు ఏమైనా లోని కావాలనా అని అడిగినారు. అందుకు అతను 3 లక్షల రూపాయలు కావలెను అన్నాడు. మూడు లక్షల లోను ఇస్తాము దానికి ప్రతి నెల 8860 రూపాయలు కట్టాలి అన్నారు. ఈ విధంగా 36 నెలలు కట్టాలి అన్నారు. కొద్దిసేపటికి స్కానర్ పంపియగా అతని కొడుకు టి అరవింద్ ఫోన్ పే నుండి ఇన్స్యూరెన్స్ కొరకు అని మొదటగా 6,850/-లు ధర్మేంద్ర కుమార్ పేరు పై స్కానర్ ద్వారా పంపించినాడు. మరికొద్దిసేపటికి 8860/- రూపాయలు పైన ఉన్న స్కానర్ కు పంపించినరు, దానికి ఒక ఐడి నెంబర్ వచ్చినది, ఇట్టి మొత్తం నైట్ వరకు అకౌంట్ లొ జమ అయిపోతది అన్నారు. నైట్ వరకు వేచి చూసిన తర్వాత అకౌంట్ లోకి ఎలాంటి లోని డబ్బు రానాందుకు అతను 8:30 గం ల సమయంలో వారికి ఫోన్ చేసినాడు. ఎలాంటి సమాధానం లేదు. మరుసటి రజు ఉదయం 10 గం. లకు వారికి ఫోన్ చేయగా మీరు మరికొన్ని డబ్బులు వేయమని అన్నారు. వెంటనే వారికి అనుమానం వచ్చి తదుపరి డబ్బులు కట్టలేదు. ఇట్టి ఆన్లైన్ మోసం వలన వారు మోసపోయిన మొత్తం డబ్బులు 15,710/- రూపాయలు, మొదట వారు ఎన్సిఆర్పి (1930) నందు రిపోర్ట్ చేసి, డిసెంబర్ 21 రోజు వనపర్తి టౌన్ పిఎస్ కి వచ్చి మోసం చేసిన తెలియని వ్యక్తి పై చట్టపరమైన చర్య తీసుకొన గలరని రిపోర్ట్ చేసినారు. పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసు విచారణను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికా గోయల్, డిసిపి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ అధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డి.ఎస్.పి రత్నం ఎస్ ఐ పి రవి ప్రకాష్ , వనపర్తి సిఐపి కృష్ణ అయ్య, వనపర్తి టౌన్ ఎస్సై పి శ్రీహరి ప్రసాద్ , జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో జిల్లా పోలీసు సిబ్బంది ఉమ్మడిగా దర్యాప్తు చేసి ఆదివారం 35 మంది సైబర్ నేరస్తులను గుర్తించినారు, వారిలో ఈ క్రింది 7 మందిని అరెస్ట్ చేసినారు. సోడే కృష్ణ కుమార్, కొత్త ఆంజనేయులు , జనుంపల్లి నితీష్ కుమార్ రెడ్డి తండ్రి తిరుపతి రెడ్డి,ఆగుపోగు మహేష్ ,సోడే భాను 6 దోసల నవీన్ కుమార్ రెడ్డి మోరెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి .వారందరిని అరెస్ట్ చేసి విచారించగ వారు ఇప్పటివరకు కోలకతా, ఢిల్లీ పాట్నా లలో ఉంటూ అంకిత్, రాహుల్, పంకజ్, వారి సహాయచరులు చెప్పినట్లుగా సైబర్ నేరాలకు పాల్పడుతూ డబ్బులు సంపాదించినారు, అట్టి మొత్తం డబ్బులను వారి విలాసవంతమైన జల్సాలకు వాడుకున్నారు. వారు మోసం చేసి అమాయకుల వద్ద నుంచి సేకరించిన డబ్బులు మొత్తంలో నుంచి అంకిత్, రాహుల్ పంకజ్ లు వారి వాటా కింద 20% నుండి 30% డబ్బులు మాత్రమే వారికి ఇచ్చేవారు, మిగిలిన డబ్బులను వారికి వసతులు కల్పించి, సెల్ ఫోన్ లు, ల్యాప్ టాప్ ఇతర సౌకర్యాలు కల్పించినందుకు అని చెప్పి వారే తీసుకునేవారు ఫైల్ ను పై వారి నుండి తీస్కోని, వారు ఏర్పాటు చేసిన రూంస్ నందు వుంటూ వారి దగ్గర ఉన్న పోన్ తో డెటా లో ఉన్న కస్టమర్లకు ఫోన్ చేసి వారికి లోన్ సాంక్షన్ చేస్తానని నమ్మించి వారి డాక్యుమెంట్ చార్జీలు అని చెప్పి దాదాపుగా 10,000/- నుండి 40,000/- రూపాయలు తీసుకొని, వారికి లోన్ సాంక్షన్ అయింది అని ఒక ఫేక్ డాక్యుమెంట్లు పంపే వారము, సాయంత్రం వరకు కస్టమర్లకు ఫోన్ చేసి, తరువాత ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేసేవారము. బాధితుల నుండి కొట్టేసిన డబ్బులో పై భీహరిస్ 70% తీసుకొని, తన వంతుగా 25% ఉంచుకొని, మిగతా 30% డబ్బులు తన టీం. అందరికీ కమిషన్ రూపంలో డబ్బులు ఇచ్చేవాడు,వీరందరూ రెండు తెలుగు రాష్ట్రాలలో అందాజ 10000-15000 వేల మందికి ఫోన్ చేసి మోసాగించాలని చూశారు కానీ, దాదాపు 1000 మందిని మోసగించి, దాదాపు 2 కోట్ల రూపాయలు (2,00,00,000/-) కాజేసినారు. అయితే వీరికి వాటా గా వచ్చిన దాదాపు 50 లక్షల రూపాయలను వారి విలాస జీవితాలకు ఖర్చు చేసినారువారి వద్ద నుండి మొత్తం ఆరు ఫోన్ , నాలుగు బ్యాగులు స్వాధీన పరుచుకోవడం జరిగింది. వీటి మొత్తం విలువ దాదాపు రూ. 4,00,000/- వుంటుంది. వీరిని అరెస్ట్ చేసి కోర్టు నందు ప్రవేశపెట్టడం జరుగుతుంది.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబర్చిన సిబ్బందిని క్యాష్ రివార్డ్ తో ఎస్పీ ప్రత్యేకంగా అబినధించారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ,వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరా రావ్, సైబర్ క్రైమ్ డిఎస్పి, రత్నం, డిసిఆర్బి డిఎస్పీ, ఉమా మహేశ్వర రావ్, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్ వనపర్తి సీఐ, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి గొంతుల కార్యక్రమానికి మద్దతు

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :

హైదరాబాదులోని లకిడికపూల్ లో ఉన్న సెంట్రల్ కోర్టులో హోటల్లో మాదిగల గుండె చప్పుడు దండోరా రథసారథి ఏ బి సి డి ల వర్గీకరణ సృష్టికర్త మందకృష్ణ మాదిగతో కలిసి జరగబోయే లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి మాదిగల మద్దతు కూడగట్టుతూ ప్రతి ఒక్క మాదిగ బిడ్డను ఫిబ్రవరి 7న జరిగే కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుంచి వేలాదిగా తరలిస్తామని ప్రముఖ ఏ వన్ కాంట్రాక్టర్ మన మాదిగల ముద్దుబిడ్డ తాడిపర్తి మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు జోగు శాంతన్న తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు మాట్లాడుతూ మీరు చేసే ఉద్యమం ప్రపంచమే మన వైపు చూసే విధంగా ఉంది. ఈ లక్ష డప్పుల సహకారంలో కార్యక్రమంలో మేము కూడా భాగస్వాములమై మా వనపర్తి జిల్లా నుంచి నాయకులను ప్రజాప్రతినిధులను కూడగట్టి వేలాది మందిని తరలించేందుకు మీ వెంట నడుస్తామని గంధం నాగరాజు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో లక్ష డబ్బులు వెయ్యి గొంతుల మహా కళా ప్రదర్శన నిర్వాహకులు రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డప్పు స్వామి ఉన్నారు. నాగర్కర్నూల్ జిల్లా ప్రచార కార్యదర్శి వీరపాగ శివకుమార్ మాదిగ పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీ మీడియా, జనవరి 6,వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించటంలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా ప్రజావాణి ఫిర్యాదులతో పాటు సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన ఫిర్యాదులను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో 60 అర్జీలు వచ్చాయి.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు.

ఇప్పుడు మా పరిస్థితి ఏంటి సార్?

- అక్రమ మద్యంపై ఉక్కుపాదం
- విజయవంతంగా అంతర్-రాష్ట్ర రైడ్

టీ మీడియా, జనవరి 6,శ్రీకాకుళం:

అక్రమ మద్యం వ్యాపారులకు పెద్ద దెబ్బగా, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దావ్ శర్మ భారీ అంతర్-రాష్ట్ర రైడ్కు మార్గ నిర్దేశం వహించారు. ఫలితంగా పెద్ద మొత్తంలో అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకుని, నాశనం చేశారు. పండుగల సీజన్లో ఒడిశా నుండి ఆంధ్రప్రదేశ్లోని పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాలకు అక్రమ మద్యం రాకను అరికట్టడానికి ఆంధ్రప్రదేశ్, ఒడిశా ఎక్సైజ్ శాఖల మధ్య సమన్వయ ప్రయత్నంలో భాగంగా సోమవారం ఈ దాడి నిర్వహించారు . ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలోని మూడు సరిహద్దు గ్రామాల్లో నిర్వహించిన ఈ దాడిలో ఆంధ్రప్రదేశ్కు చెందిన 54 మంది, ఒడిశాకు చెందిన 21 మంది మొత్తం 75 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఈ దాడిలో 8400 లీటర్ల వాష్, 80 లీటర్ల అక్రమ మద్యం ధ్వంసమయ్యాయి. ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దావ్ శర్మ ఆదేశాలు, ఒడిశాలోని బ్రహ్మపూర్ డిసి , విజయనగరం డిసి మధ్య సమన్వయం, సహకారం ద్వారా దాడి విజయవంతమైంది . ఈ దాడి అక్రమ మద్యం వ్యాపారులకు బలమైన సందేశాన్ని పంపడంతో పాటు అక్రమ మద్యం బెడదను అరికట్టేందుకు అధికారుల నిబద్ధతను బలపరుస్తుంది. పండుగల సీజన్ జోరందుకోవడంతో, వేడుకలు సురక్షితంగా, ఎటువంటి సంఘటనలు జరగకుండా చూసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ

టీ మీడియా,జనవరి 6,గోదావరిఖని :

ఏన్టీపీసీ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఎస్ఐ ఉదయ్ కిరణ్ తో టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ.ఈ కార్యక్రమం లో రిపోర్టర్స్ ముక్కెర శ్రీనివాస్,వినేయ్ పాల్గొన్నారు.

గ్రామానికి సింగరేణి నుండీ బోర్ మంజూర్

టీ మీడియా,జనవరి 6,గోదావరిఖని :

పెద్దపల్లి జిల్లా,రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి సింగరేణి నుండీ బోర్ మంజూర్ చేయించిన ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ఐటీ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు నీళ్ల సమస్య గ్రామం లో ఉన్నందున మంత్రి వర్యులు కు తెలుపగా వెంటనే ఆర్ జి 1 జి.ఎం కు చెప్పి బోర్ మంజూర్ చేయించడం జరిగింది.బోర్ మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు,తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య,గ్రామ కాంగ్రస్ పార్టీ ప్రెసిడెంటు కృష్ణా,గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యాదగిరి,బిసి నాయకులు పోతరాజు, రాము,విజయ్, సదానందం ,గ్రామస్థులు రామచందర్, రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :

తాడిపర్తి గ్రామానికి చెందిన వడ్డే శేఖర్ నర్సింగయ్య పల్లి దగ్గర యాక్సిడెంట్ కావడం జరిగింది. చికిత్స పొందుతూ మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఏఐసీసీ కార్యదర్శి జిల్లెల చిన్నారెడ్డి , ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్య రెడ్డి 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పుట్టపాకుల శంకర్, ఈశ్వరయ్య, ఎరుకల శేఖర్ , గ్రామ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

అయ్యప్ప స్వాముల సర్వ సభ్య సమావేశం

టీ మీడియా,జనవరి 6,గోదావరిఖని :

గోదావరిఖని కోదండ రామాలయంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం జరిగింది. ఈ సమావేశంలో ఐదుగురు సభ్యులతో కూడిన హడక్ కమిటీని ఎన్నుకున్నట్లు సభ్యుడు చల్లా రవీందర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ గుమ్మడి కుమారస్వామి మాట్లాడుతూ...రాబోయే కుంభమేళా పూజా కార్యక్రమానికి ఐదుగురు సభ్యులతో కూడిన హడక్ కమిటీ నియామకం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కమిటీని పూర్తిస్థాయి అయ్యప్ప స్వాముల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది అని తెలిపారు. ఈ హడక్ కమిటీలో గుమ్మడి కుమారస్వామి, అడ్డాల రామస్వామి,చల్లా రవీందర్ రెడ్డి,బేబీ శ్రీనివాస్,ఆవునూరి శంకర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి హనుమంతరావు,ఆలయ అర్చకులు రామకృష్ణ శర్మ, మాజీ మేయర్ గురు స్వాములు కొంకటి లక్ష్మీనారాయణ,కౌటం బాబు,గట్టయ్య,అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సేవకులు తుమ్మ సురేష్ కుమార్, వడ్డేపల్లి దినేష్,గంప శ్రీనివాస్,పరస రామస్వామి,తిరుపతి, జక్కుల నరహరి,పోరండ్ల ప్రవీణ్,డి.ఆర్ రాజమౌళి, కొమరవెల్లి రాకేష్,కలవల సతీష్,రామకృష్ణ, స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

మాతంగి నరసయ్య విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ

- ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

టీ మీడియా,జనవరి 6,గోదావరిఖని :

మేడారం అసెంబ్లీ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,మాజీ మంత్రి దళిత వర్గాలకు స్ఫూర్తి ప్రదాత మాతంగి నరసయ్య విగ్రహ ప్రతిష్టాపన కోసం సోమవారం ఎఫ్ సి ఐ, గౌతమి నగర్ సెంటర్ లో భూమి పూజ చేశారు. మాజీమంత్రి, మాతంగి నరసయ్య తనయ మాతంగి సునీత, తనయుడు మాతంగి అజయ్ కుమార్ లు,మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య,ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి కుమార స్వామి, కార్పొరేటర్లు జెట్టి జ్యోతి రమేష్,అడ్డాల స్వరూప రామస్వామి,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మోహిత్ సన్నీ,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస,రాజేష్,అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ నాతరి రాయమల్లు మాజీ మంత్రి,మాతంగి నరసయ్య కుటుంబ సభ్యులతో కలిసి భూమి పూజ చేశారు.

టీఎస్ యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :

స్థానిక మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి టి. హనుమంతు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా టీఎస్ యుటిఎఫ్ నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై ఉపాధ్యాయులు పునరంకితం కావాలని కోరారు .మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కురుమన్న, చిన్నస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుతూనే ఉపాధ్యాయుల హక్కులకై నిరంతరం పోరాటం చేస్తామని, ప్రభుత్వం బడ్జెట్లో విద్యా రంగానికి 15% నిధులు కేటాయించాలని, మేనిఫెస్టో లో చెప్పిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని,సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన డిటెన్షన్ విధానం వల్ల పిల్లలు బడికి దూరమై బాల కార్మికులు తయారయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తిమ్మప్ప, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు సమ్రీన్, రమేష్ కోశాధికారి రమేష్ సీనియర్ నాయకులు శివ శంకర్, వెంకటస్వామి, నాయకులు నరసింహ, ఆంజనేయులు, నవీన్,రవి, వెంకటేష్, కొండలయ్య, ఉపాధ్యాయులు నరేష్,మేఘారెడ్డి, మోహన్ రాజు కృష్ణమూర్తి,మహిళా ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలలో పాల్గొన్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

టీ మీడియా, జనవరి 6,వనపర్తి బ్యూరో :

పెద్దమందడి మండలం వెలుటూరు గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు ఇర్కిచెట్టు. ఏస్తరమ్మ దేవదానం మనవరాలు లియ జన్మదిన వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి తల్లిదండ్రులు రామేశ్వరీ మధులకు శు భాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా పెబ్బేరు బి.ఆర్.ఎస్ నాయకులు ఖాజశంశుద్దీన్ కుతూరు సబియా వివాహ వేడుకలలో పాల్గొన్నారు.నిరంజన్ రెడ్డి వెంట రఘుపతి రెడ్డి, వేణు, రాజవర్ధన్ రెడ్డి, మల్లిక్. సురేష్, అంజి.పెబ్బేరు నాయకులు వనం.రాములు, కర్రే స్వామి,దిలీప్ రెడ్డి, పెద్దింటి.వెంకటేష్,ఎల్లాస్వామి,మజీద్,వడ్డే. రమేష్ తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :

ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, సహా ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రోడ్డు భద్రత మసొత్సవాల సందర్భంగా అధికారుల చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ అధికారి మానస ఆధ్వర్యంలో అధికారులందరి చేత రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి నెలను జాతీయ రోడ్డు భద్రత మాసంగా ప్రకటించిన నేపథ్యంలో, ప్రతిరోజు రోడ్డు భద్రతపై విభిన్న అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించడమే కాకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని చెప్పారు. మనిషి జీవితం అనేది చాలా విలువైనదని హెల్మెట్ ధరించడం ద్వారా జీవితాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు.

జనవరి 8వ తేదీన బైక్ ర్యాలీ

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అందరికీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జనవరి 8వ తేదీన ఐ డి ఓ సి నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ర్యాలీలో, అధికారులు, యువత, ప్రజలు హెల్మెట్ ధరించి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా ఇవ్వాలని మహిళా కూలీల నిరసన

- వరంగల్ డిక్లరేషన్ మంటల్లో కాల్చిన రైతులు

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :

ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఎకరానికి 15000 చెల్లించాలి అని బి.ఆర్.ఎస్ డిమాండ్ చేసింది. మండలము లోని పెద్దగూడెం గ్రామములో నాట్లు వేస్తున్న మహిళా కూలీలు రేవంత్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయామని మహిళకు 2500 ఇస్తామంటే గంప గుట్టగా ఓట్లు వేసామాని కె.సి.ఆర్ హయాములో వచ్చే రైతు భరోసా బొందపెట్టి మానోట్లో మట్టి కొట్టారని నిరసన వ్యక్తం చేశారు.అనంతరం పెద్దగుడెం చౌరస్తాలో బి.ఆర్.ఎస్ నాయకులతో కలసి రైతులు వరంగల్ డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ ఆ హామీల పత్రాలను భోగిమంటల్లో వేసి కాల్చి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం నాయకులు గట్టు యాదవ్, వాకిటి.శ్రీధర్,పి.రమేష్ గౌడ్ మాట్లాడుతూ అధికారం కోసం ఆరు గ్యారంటీలు,420హామీలు ఇచ్చి నేటి ప్రభుత్వం ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంది. గతములో కె.సి.ఆర్ గత ప్రభుత్వములో కేటాయించిన 7600 కోట్లు మాత్రమే ఇచ్చిన ఈ ప్రభుత్వం ఒక్క పైసా కూడా రైతు భరోసా ఇవ్వకుండా వానాకాలం రైతు భరోసా ఎగ్గొట్టింది.ఇప్పుడేమో వ్యవసాయ యోగ్యమైన భూములకు 12000 వేలు ఇస్తామని అధికుడా జనవరి 26తర్వాత ఇస్తామని చెబుతూ స్పష్టత లేకుండా ప్రకటనలు చేయడం వల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారు. అదేవిధంగా కౌలు,రైతు కూలీలకు ఇస్తామన్న 12000వేల గురించి ఊసే లేదు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గతంలో ఎగ్గొట్టిన 7500 పెంచిన 2500తో కలిపి ఎకరానికి 17500రూపాయలు చెల్లించాలని బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.రైతులకు ఈ ప్రభుత్వం బకాయిపడ్డ 26వేల కోట్ల రైతు భరోసా, కౌలు రైతులకు,రైతు కూలీలకు 12000వేలు చెల్లించేవరకు రైతులతో కలసి పోరాడుతామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈకార్యక్రమంలో పి.కురుమూర్తి యాదవ్, మార్కు ఫెడ్డెరెక్టర్వి జయ్యుమార్, నందీమల్ల.అశోక్, గంధం.పరంజ్యోతి, రఘువర్ధాన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మాధవ్ రెడ్డి, దెవర్ల.నరసింహ, సుదర్శన్ రెడ్డి, నరేష్, చిట్యాల.రాము, బండారు కృష్ణ, నాగన్న యాదవ్ ఉంగ్లమ్. తిరుమల్, స్టార్.రహీమ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, బొబ్బిలి.ప్రేమ్ కుమార్, జోహేబ్ హుస్సేన్, ఆరీఫ్, శ్రీను, ఇమ్రాన్, ధర్మా నాయక్, బాలకృష్ణ, నారాయణ నాయక్, టీక్యా నాయక్,మాజీ సర్పంచ్. కొండన్న,అశోక్ కుమార్,తెలుగు.వెంకటయ్య,చోటు, సుధాకర్ చారి,బాబు నాయక్, నందిమల్ల. సుబ్బు, రామస్వామి, శివ లక్ష్మణ్ గౌడ్, ముని, అఖిలందర్, తదితరులు పాల్గొన్నాపారు.

కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలు

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :

కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గుండెల్లో పెట్టి చూసుకుంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెద్దమందడి మండలం బుగ్గపల్లి తాండలో సోమవారం ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గిరిజన మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు నిరుపేదలందరికీ ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామాల్లోని నాయకులు కార్యకర్తలు —ల్గొన్నారు. పథకాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి వెంకట స్వామి, మాజీ ఎంపీటీసీ సత్య రెడ్డి, రామచంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ

నిర్మాణానికి ఎదురుచూడాల్సిన అవసరం లేదు

- ఏపీ ప్రభుత్వం కొత్త పాలసీ
- ఒకే పోర్టల్‌లో అన్ని అనుమతులు

టీ మీడియా, జనవరి 6, అమరావతి:
ఇల్లు కట్టుకోవాలన్నా, లే అవుట్లకు అనుమతులు కావాలన్నా ఇకపై రోజుల తరబడి వేచి చూడాల్సిన పని లేదు. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం అంతకన్నా లేదు. కూటమి ప్రభుత్వం సింగిల్ విండో విధానం ద్వారా భవన నిర్మాణాలకు అన్నిరకాల అనుమతులు ఒకే పోర్టల్ నుంచి పొందే వెసులుబాటు కల్పిస్తోంది.

ఇక అన్నింటికీ ఒకే పోర్టల్

స్థిరాస్తి వ్యాపారానికి ఊరట కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వైఎస్సార్సీపీ పాలనలో కుదేలైన భవనాలు, లేఅవుట్ల అనుమతులు సులభతరం చేసింది. భవన నిర్మాణాలకు అన్నిరకాల అనుమతులు సింగిల్ విండో విధానం ద్వారా ఒకే పోర్టల్ నుంచి పొందే వెసులుబాటు కల్పిస్తోంది. గత వైఎస్సార్సీపీ ఐదేళ్ల హయాంలో పట్టణాభివృద్ధి సంస్థ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా లేఅవుట్లు వెలిశాయి. స్థిరాస్తి వ్యాపారులు, భవన నిర్మాణ యజమానులు, బిల్డర్లు అనుమతులు పొందాలంటే ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు తోడు లక్షలు సమర్పించుకోవాల్సి వచ్చేది. అదనంగా కొన్నిచోట్ల స్థానిక ప్రజాప్రతినిధులకు ప్లాట్లు సైతం కానుకలు అందజేయాల్సిన దుస్థితి. ఈ నేపథ్యంలో వీటన్నింటినీ రూపు మాపడం ద్వారా పారదర్శక సేవలు అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. లే అవుట్లు, భవన నిర్మాణ అనుమతులు సులభతరం చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేయడంతో నిర్మాణదారులు, లేఅవుట్ యజమానులకు కొండంత ఊరటగా చెప్పుకోవచ్చు. అనుమతుల కోసం పట్టణాల్లో కార్యాలయాలు చుట్టూ తిరిగే పనిలేకుండా పోయింది. ఆన్‌లైన్ ద్వారా సింగిల్ విండో విధానంలో అనుమతులు తీసుకునే వెసులుబాటు కల్పించడంతో వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

క్రిమినల్ కేసులు

ఐదు అంతస్తుల భవనాలకు అనుమతులన్నీ ప్రభుత్వ గుర్తింపు కలిగిన సర్వేయర్లే ఇవ్వనున్నారు. భవన నిర్మాణ ప్లాను దరఖాస్తును సర్వేయర్లు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి నిర్ణీత ఫీజు చెల్లిస్తే వెంటనే అనుమతులు వచ్చేస్తాయి. పునాది దశ నుంచి సర్వేయర్లే పూర్తి బాధ్యత వహించాలి. బిల్డర్లు ముందుగా పొందిన అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడితే పట్టణ ప్రణాళిక అధికారులు సర్వేయర్ లైసెన్సును రద్దు చేస్తారు. అదనంగా క్రిమినల్ కేసులు పెట్టేందుకు అవకాశం ఉంది. తిరుపతి, నాయుడుపేట, శ్రీకాళహస్తి, గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట జాతీయ రహదారులకు దగ్గరగా ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుంది. దీంతో ఆయా పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. అనేక కొత్త లేవుట్లు వెలిసి స్థిరాస్తి వ్యాపారం పెరిగింది. ఈ నేపథ్యంలో లే అవుట్లు, భవనాల అనుమతులకు కొత్త నిబంధనలు ఈ నెల నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. సింగిల్ విండో విధానంలో అన్ని అనుమతులు ఆన్‌లైన్ ద్వారా కల్పించేలా ప్రభుత్వం అధికారులకు అవగాహన కల్పిస్తోంది' అని నాయుడుపేట కమిషనర్ ఫజులుల్లా

పిల్లలకు విషమిచ్చి దంపతుల ఆత్మహత్య



టీ మీడియా, జనవరి 6,బెంగళూరు:
కర్ణాటక రాజధాని బెంగళూరులో ఘోరం జరిగింది. చిన్నారులైన తమ ఇద్దరు పిల్లలకు విషమిచ్చి దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం అలుముకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగరాజ్‌కు చెందిన అనూప్ కుమార్ (38) ఉద్యోగరీత్యా భార్యపిల్లలతో కలిసి కర్ణాటక రాజధాని బెంగళూరులో ఉంటున్నాడు. అనూప్ భార్య రాఖీ (35) గృహిణి. వీరికి అనుప్రియ (5), ప్రియాన్స్ (2) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనూప్ ఓ ప్రయివేటు కంపెనీలో సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నాడు. సంతోషంగా జీవనం సాగిస్తున్న వీరి కుటుంబంలో ఒక్కసారిగా విషాదం అలుముకుంది. సోమవారం ఉదయం పనిమనిషి వచ్చి తలుపుతట్టగా ఎంతకూ తీయలేదు. దాంతో ఆమె ఇరుగుపొరుగుకు సమాచారం ఇచ్చింది. వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు.. తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లారు. లోపల అనూప్, అతని భార్య రాఖీతోపాటు పిల్లలు విగతజీవులుగా పడివున్నారు. పిల్లలిద్దరి మృతదేహాలు బెడ్‌పై పడివుండగా.. అనూప్, రాఖీల మృతదేహాలు ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాయి. దాన్నిబట్టి అనూప్ దంపతులు ముందుగా పిల్లలిద్దరికి విషమిచ్చి చంపి, తర్వాత వాళ్లు ఉరేసుకున్నట్లుగా ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఘటనపై పనిమనిషిని ఆరా తీయగా ఆమె పలు విషయాలు వెల్లడించిందని పోలీసులు తెలిపారు. పనిమనిషి తెలిపిన వివరాల ప్రకారం.. అనూప్ ఇంట్లో మొత్తం ముగ్గురు పనివాళ్లు ఉన్నారు. వారిలో ఇద్దరు వంట మనుషులు కాగా, ఒకరు పిల్లల కేర్‌టేకర్‌గా పనిచేస్తున్నారు. వారికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున వేతనం ఇస్తున్నారు. ఆర్థికంగా వారికి ఏ లోటూ లేదు. అయితే అనుప్రియ ఆరోగ్యం గురించి అనూప్ దంపతులు ఎప్పుడూ ఆందోళన చెందుతుండేవారు. ఈ క్రమంలో సోమవారం అనూప్ దంపతులు పుదుచ్చేరి పర్యటనకు ప్లాన్ చేసుకున్నారు. ఆ మేరకు ఆదివారం రాత్రి లగేజ్‌ను కూడా సర్దిపెట్టుకున్నారు. సోమవారం ఉదయం వారు బయలుదేరి వెళ్లాల్సి ఉంది. కానీ తీరా పనిమనిషి వచ్చి చూసేసరికి వారు పిల్లలను చంపేసి ఉసురు తీసుకున్నారు. పనిమనిషి వెల్లడించిన వివరాలను బట్టి.. తమ కూతురు అనారోగ్య సమస్య కారణంగానే దంపతులు తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

కేసీఆర్ రైతుబంధు.. రేవంత్ రాబందు

- కాంగ్రెస్ అంటే మోసం, దగా, నయవంచన
- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి..

టీ మీడియా, జనవరి 6, పెద్దపల్లి పట్టణం:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తాలో పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి రైతుకి ఎకరానికి 15000 చెల్లించాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..పదివేలు బిచ్చం అన్నరు.మరిప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నదేమిటి? నువ్వు పెంచిన రెండు వేలు ఏమిటి? ముష్టి వేస్తున్నవా .తెలంగాణలో పెద్ద ఎత్తున రైతు సంక్షేమ పథకాలు అమలుచేసి కేసీఆర్ రైతుబంధుగా నిలిస్తే.. హామీలకు కోతపెడుతూ రేవంత్‌రెడ్డి రాబందుగా మారాడు. కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువైంది. రైతుభరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించి, 12 వేలకు కుదించడమంటే రైతులను నిలువునా వంచించడమే. స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటేందుకే రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఈ ద్రోహాన్ని రైతులు ఎప్పటికీ క్షమించరు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

టీ మీడియా 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన సిపి

టీ మీడియా,జనవరి 6,రామగుండం:
రామగుండం పోలీస్ కమిషనరేట్ లో సోమవారం టీ మీడియా 2025 క్యాలెండర్ని పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం క్రైమ్ రిపోర్టర్ వినయ్, గోదావరిఖని రిపోర్టర్ ముక్కెర శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

కుట్టు మిషన్ పంపిణీ

టీ మీడియా,జనవరి 6,గోదావరిఖని :
గోదావరిఖని ప్రాంతానికి చెందిన కె.సునీతకు లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని,శతాబ్ది క్లబ్ సహకారంతో,డిస్ట్రిక్ గవర్నర్ లయన్ ఎన్.వి.రావు, శతాబ్ది క్లబ్ అధ్యక్షుడు లయన్ సిహెచ్.కిషన్ రావు,కోశాధికారి లయన్ ఓల్లల సురేష్ కుమార్ చేతుల మీదుగా సోమవారం కుట్టు మీషన్ ఇవ్వడం జరిగింది. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు.లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని,దశాబ్ది క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నాయి అని వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎన్నో కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నాయి అని అన్నారు.శతాబ్ది క్లబ్ అధ్యక్షుడు కిషన్ రావు ను అడగగానే స్పందించి తమ క్లబ్ లయన్ సభ్యుల సహకారంతో డిస్ట్రిక్ గవర్నర్ చేతుల మీదుగా మిషన్ ఇచ్చినందుకుగాను వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు శతాబ్ది క్లబ్ సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది క్లబ్ లయన్ సభ్యులు ముకుంద రెడ్డి,మహేందర్ గౌడ్,బాలసాని స్వామి గౌడ్,ఓం ప్రకాష్, అమరేశ్వర్,సురేందర్ రెడ్డి, భరత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :
రెండు తెలుగు రాష్ట్రాలలో విశిష్టంగా నడుపబడుతున్న టీ మీడియా పత్రిక ప్రతీ సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా 2025 క్యాలెండర్స్ ప్రచురించడంతో వనపర్తి జిల్లా టీ మీడియా బ్యూరో గంధం రవికుమార్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని లలిత పబ్లిక్ హై స్కూల్లో పాఠశాల డైరెక్టర్ రామకృష్ణా రాజు, కరస్పాండెంట్ ప్రవళిక టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లలిత, మేరీ, పరిహిన్, రజియా, సుజాత, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

టీ మీడియా, జనవరి 7,చిన్నంబావి:
చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామంలో మాల మహానాడు కమిటీ, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కొప్పునూరు జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్తులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు సన్మానం

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :
వనపర్తి జిల్లా కేంద్రంలో కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు సన్మానం గత నెల డిసెంబర్ 27 నుంచి 29 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ సిఎం కప్ పోటీలను నిర్వహించింది. ఈ పోటీలలో వనపర్తి జిల్లా తరపు నుంచి రజక బాలికలు నాలుగు సాధించడం జరిగింది. దాసరాజుల అనన్య దాసరాజుల లౌక్య దాశరజుల రేవంత్ సింగారపు ఝాన్సీ ఈ విద్యార్థులను. వనపర్తి పట్టణ రజక జనసేవా సంఘం సభ్యులు అధ్యక్షులు తేనేటి ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు పి సత్యనారాయణ, పోలీస్ వెంకటస్వామి, సలహాదారులు సి వెంకటయ్య, ఈ కార్యక్రమంలో రజక సభ్యులు పాల్గొన్నారు. రేమోద్దుల నరసింహ, బాయికాడ వెంకటయ్య, దాసరి శ్రీనివాసులు , కరాటి మాస్టర్ శేఖర్, 24వ వార్డు బీఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్, రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు మరోమారు ఏసీబీ నోటీసులు

- 9న విచారణకు హాజరుకావాలని ఆదేశం

టీ మీడియా,జనవరి 6, హైదరాబాద్ :
ఫార్ములా ఈ రేసు వ్యవహారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) మరోమారు నోటీసులు జారీ చేసింది. గచ్చిబౌలి ఓరియన్ విల్లాలో కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 9న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై రేపు హైకోర్టు తీర్పు : ఫార్ములా ఈ రేసు వ్యవహారానికి సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై న్యాయస్థానంలో వాదనలు ఇటీవలే ముగిశాయి. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు రేపు(మంగళవారం) ఉదయం 10.30 గంటలకు తీర్పు వెలువరించనుంది.ఈడీ ముందు హాజరుకు మరింత సమయం కోరిన కేటీఆర్ : రేపు(మంగళవారం) కేటీఆర్ ఈడీ ముందు హాజరు కావాల్సి ఉంది. కాగా ఏసీబీ కేసులో హైకోర్టు రేపు తీర్పును వెలువరించనున్న దృష్ట్యా కేటీఆర్ ఈడీని మరింత సమయం కోరారు. ఈ మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు కేటీఆర్ సమాధానం పంపారు.ఏసీబీ కార్యాలయం వద్ద నాటకీయ పరిణామాలు : ఫార్ములా ఈ-రేసు వ్యవహారం కేసులో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో విచారణ కోసం సోమవారం ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్దకు చేరుకున్నారు. న్యాయవాదితో వస్తున్న కేటీఆర్‌ను పోలీసులు అడ్డుకోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఏసీబీ కార్యాలయానికి న్యాయవాదికి అనుమతి లేదని బంజారాహిల్స్ ఏసీపీ వెంకట్ రెడ్డి కేటీఆర్‌కు వివరించారు. న్యాయవాది అనుమతి నిరాకరణపై రాతపూర్వకంగా ఇవ్వాలని పోలీసులను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు. తన వాదనను ఇప్పటికే హైకోర్టుకు వెల్లడించామని ఆయన తెలిపారు. న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసిందని ఏసీబీ అధికారులకు కేటీఆర్ వివరించారు.హైకోర్టు, చట్టాలు, రాజ్యాంగంపై గౌరవంతోనే ఏసీబీ ఆఫీస్‌కు వచ్చామని కేటీఆర్ అన్నారు. న్యాయవాదిని తీసుకెళ్లడం రాజ్యాంగపరంగా తనకు ఉన్న హక్కు అని వివరించారు. న్యాయవాదిని అనుమతించబోమని ఏసీబీ వాళ్లు చెప్పాలని కానీ పోలీసులు ఎందుకు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

తమ్ముడు, అమ్మను బాగా చూసుకో

- యువరైతు చివరి లేఖ

టీ మీడియా,జనవరి 6, జయశంకర్ భూపాలపల్లి :
ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడం, దానికి తోడు అప్పుల భారం పెరగడంతో యువరైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జయశంకర్ భూపాలపల్లి చోటుచేసుకుంది. దీంతో మృతుని స్వగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.వివరాల్లోకి వెళితే : మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన నీలాల శేఖర్(29) తండ్రి చిన్నతనంలో చనిపోయాడు. తల్లి, సోదరుడితో కలిసి తమకున్న రెండు ఎకరాల భూమితో పాటు మరో 4 ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసేవాడు. పంటకోసం తెలిసిన వారందరి వద్దా అప్పులు తీసుకున్నాడు. కానీ పంట గిట్టుబాటు కాకపోవడంతో పాటు మరోవైపు అప్పులు పెరిగిపోవడంతో అతడు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.

పురుగుల మందు తాగి : ఈ క్రమంలోనే యువరైతు శేఖర్ ఈనెల ఒకటిన పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు అతన్ని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చేర్పించగా అక్కడే చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. అతడు చనిపోయే ముందు ఒక లేఖను విడుదల చేశారు. ఈ క్రమంలో తన చావుకు ఎవరూ కారణం కాదని ఆర్థిక ఇబ్బందులే కారణమని లేఖలో యువరైతు నీలాల శేఖర్ పేర్కొన్నారు.

అమ్మను మంచిగా చూసుకో
తానో సాధారణ వ్యవసాయ రైతునని వ్యవసాయంలో తీవ్ర నష్టం జరిగి పెట్టుబడుల కోసం తెచ్చిన అప్పులు భారంతో పాటు పండించిన పంటల్లో సరైన గిట్టుబాటు ధర లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది విషం తాగి చనిపోతున్నట్లుగా లేఖలో పేర్కొన్నాడు. బతుకులు మారతాయని ఎక్కువ మొత్తంలో వ్యవసాయం చేసినప్పటికీ, వాటికి గిట్టుబాటు ధరలు లేవని, పంటకోసం తెచ్చిన అప్పులు ఇవ్వమని అడుగుతున్నారని తన లేఖలో యువరైతు పేర్కొన్నాడు. కుటుంబానికి భారం కాకుడదనే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లుగా అందులో వివరించారు. తన అమ్మను మంచిగా చూసుకోవాలని తన సోదరుడిని కోరాడు.

కారులో మంటలు

ఇద్దరు సజీవదహనం

టీ మీడియా,జనవరి 6, హైదరాబాద్ :
కారులో మంటలు చెలరేగడంతో ఇద్దరు సజీవదహనం అయ్యారు. ఈ విషాద ఘటన మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పరిధిలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే, ఘట్కేసర్ పీఎస్ పరిధిలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో కారులో ఇద్దరు వెళ్తున్నారు. కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు సజీవదహనం అయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. వివరాలు సేకరిస్తున్నారు.

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జిఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS T MEDIA
epaper,www.tmedia.net.in YouTube facebook

ఈవెంట్ తర్వాత ప్రమాదంలో ఇద్దరు మృతి

- విచారం వ్యక్తం చేసిన పవన్ కల్యాణ్
- జనసేన తరపున ఆర్థికసాయం

టీ మీడియా, జనవరి 6, రాజమండ్రి :
గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుక నుంచి ఇళ్లకు వెళ్తున్న సమయంలో ఏడీబీ రోడ్డుపై చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యానని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ కాకినాడ%-%రాజమహేంద్రవరం వెళ్లే ఏడీబీ రహదారి విస్తరణను గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏడీబీ రోడ్డు పనులు చేపట్టిందని ఈ దశలో ప్రమదాం జరగడం బాధాకరమన్నారు.ఇళ్లకు సురక్షితంగా వెళ్లండి అని ఆరోజు వేడుకలో ఒకటికి, రెండుసార్లు చెప్పానని కాని ఇలా జరగడం చాలా బాధాకరమని వ్యాఖ్యానించారు. జనసేన పార్టీ తరఫున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున ఆర్థికసాయం అందిస్తామని అలానే ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించే ఏర్పాట్లు చేయాలని, తన కార్యాలయ అధికారులకు ఆదేశారు జారీ చేశారు. ఇకపై పిఠాపురం నియోజకవర్గ పర్యటనలకు ఏడీబీ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగించాలని నిర్ణయించుకున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

రామ్ చరణ్, దిల్‌రాజు సంతాపం
ఇద్దరు అభిమానుల మృతికి రామ్‌చరణ్ సంతాపం తెలిపారు. చనిపోయిన ఆ ఇద్దరు కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. రాజమండ్రిలో జరిగిన ఈవెంట్ తర్వాత ఇద్దరు మృతి చెందడం బాధాకరమని నిర్మాత దిల్ రాజు అన్నారు. ఈవెంట్ తర్వాత ఇద్దరి మరణం తెలిసి చాలా బాధ పడుతున్నానని తెలిపారు. బాధిత కుటుంబాలను తనా వంతుగా ఆదుకుంటానని అన్నారు. మృతుల కుటుంబాలకు చెరో రూ.5 లక్షలు అందిస్తానని దిల్ రాజు అన్నారు.

నేను సాధించింది అదే- మెగాస్టార్
ఇదీ జరిగింది: రాజమహేంద్రవరం శివారులో జరిగిన గేమ్‌ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుకకు కాకినాడ జిల్లాకు చెందిన నలుగురు అభిమానులు అరవ మణికంఠ(23), తోకాడ చరణ్(22), ఎన్.శశిశ్రీ, ఎస్.స్వామి వెళ్లారు. కొంతసేపు చూసిన తర్వాత జనం రద్దీ కారణంగా నలుగురూ వెనుదిరిగారు. రంగంపేట-వడిశలేరు మధ్య ఏడీబీ రోడ్డుపై మణికంఠ, చరణ్‌లు వస్తున్న వాహనాన్ని వ్యాన్ ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలైన వీరిని స్నేహితులు 108 వాహనంలో పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మణికంఠ మృతి చెందాడు. తీవ్రగాయాలతో ఉన్న చరణ్‌ను కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చరణ్ శనివారం మృతి చెందాడు. శశిశ్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రంగంపేట ఎస్సై తోట కృష్ణసాయి తెలిపారు.ఆధారం కోల్పోయిన కుటుంబాలు: కాకినాడ జిల్లా గైగోలుపాడుకి చెందిన మణికంఠ తండ్రిని కోల్పోవడంతో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో డిజైనర్‌గా పనిచేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నాడు. ఓ వైపు ప్రైవేట్‌గా బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. అక్క లలితాదేవికి వివాహం చేయడంతోపాటు తల్లి భవానికి అన్నీ తానై నిలిస్తున్నాడు. చదువు పూర్తయిన తర్వాత భవిష్యత్తుని ఉన్నతంగా తీర్చుదిద్దుకోవాలని ఆశపడిన అతను మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కాకినాడలోని అశోక్‌నగర్‌కు చెందిన అప్పారావు, లావణ్యకుమారి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు చరణ్ సంతానం. డిగ్రీ పూర్తి చేసి చరణ్ ఉద్యోగప్రయత్నాల్లో ఉన్నాడు. తమకు ఆసరాగా ఉంటాడనుకున్న కుమారుడు మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు భోరున విలపిస్తున్నారు.

అక్రమ మద్యంపై ఉక్కుపాదం

- విజయవంతంగా అంతర్-రాష్ట్ర రైడ్



టీ మీడియా, జనవరి 6,శ్రీకాకుళం:
అక్రమ మద్యం వ్యాపారులకు పెద్ద దెబ్బగా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దావ్ శర్మ భారీ అంతర్-రాష్ట్ర రైడ్‌కు మార్గ నిర్దేశం వహించారు. ఫలితంగా పెద్ద మొత్తంలో అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకుని, నాశనం చేశారు. పండుగల సీజన్‌లో ఒడిశా నుండి ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాలకు అక్రమ మద్యం రాకను అరికట్టడానికి ఆంధ్రప్రదేశ్, ఒడిశా ఎక్సైజ్ శాఖల మధ్య సమన్వయ ప్రయత్నంలో భాగంగా సోమవారం ఈ దాడి నిర్వహించారు . ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలోని మూడు సరిహద్దు గ్రామాల్లో నిర్వహించిన ఈ దాడిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 54 మంది, ఒడిశాకు చెందిన 21 మంది మొత్తం 75 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఈ దాడిలో 8400 లీటర్ల వాష్, 80 లీటర్ల అక్రమ మద